హనుమకొండ చౌరస్తా : కేయూలో గాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న వీసీ ప్రొఫెసర్ రమేశ్ తదితరులు

హనుమకొండ చౌరస్తా : నిట్‌లో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి తదితరులు

ఘనంగా గాంధీ జయంతి

- జాతిపిత విగ్రహాలు, చిత్రపటాలకు నివాళి
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు
- అహింసా మార్గంలోనే పయనించాలని పిలుపు

ఎల్కతుర్తి : మండల పరిషత్‌లో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్‌కుమార్

వేలేరు : గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న సర్పంచ్ కాయిత మాధవరెడ్డి

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : జిల్లా వ్యాప్తంగా గాంధీ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఊరూరా మహాత్ముడి విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాకతీయ యూనివర్సిటీలో రిజిస్ట్రార్ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వీసీ తాటికొండ రమేశ్ పాల్గొని పరిపాలనా భవన్ ప్రాంగణంలో గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అహింస, చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. అలాగే, వరంగల్ నిట్ సెమినార్ హాల్స్ కాంప్లెక్స్‌లోని బోస్ హాల్‌లో గాంధీ 154వ జయంతిని ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంతకుముందు నిట్ ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో వడ్డేపల్లి చెరువు కట్టపై ప్లాస్టిక్, ఇతర వ్యర్థ పదార్థాలు తొలగించారు. ఎన్‌సీసీ ఫ్యాకల్టీ అడ్వైజర్ డాక్టర్ వై సుధీర్, స్వచ్ఛత హీ సేవా నోడల్ అధికారి డాక్టర్ ప్రకాశ్ కొడాలి పాల్గొన్నారు. హనుమకొండలోని పోలీసు కమిషనరేట్ కార్యాలయం పరిపాలన విభాగంలో గాంధీ చిత్రపటానికి డీసీపీ మురళీధర్ పూలవేసి నివాళులర్పించారు. డీసీపీలు బారి, రవీందర్, అదనపు డీసీపీలు,ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు. ఎల్కతుర్తి మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగెడ నగేశ్, ఎంపీడీవో తూర్పాటి సునీత, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బూర్గుల రామారావు, కడారి రాజు, జూనియర్ అసిస్టెంట్ రమేశ్, నాయకులు బుచ్చిబాబు, రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు. భీమదేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జక్కుల అనితా రమేశ్, జడ్పీటీసీ వంగ రవి, ఎంపీడీవో భాస్కర్ తదితరులు నివాళులర్పించారు. కాజీపేట రైల్వే జనరల్ ఇన్‌స్టిట్యూట్‌లో రైల్వే కార్మికులు, సోమిడి చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు, 62వ డివిజన్ సోమిడి చౌరస్తాలో కార్పొరేటర్ జక్కుల రవీందర్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. రైతుబంధు సమితి సభ్యుడు సుంచు కృష్ణ, జిల్లా ఆర్టీఏ సభ్యుడు కాటాపురం రాజు, పాలడుగుల శివకుమార్, బస్వ యాదగిరి, సుంచు రఘురాం, భిక్షపతి, అనిల్, కొంతం మల్లేశ్, శ్రీనివాస్, చిర్ర విజయ, రైల్వే ఇనిస్టిట్యూట్ జాయింట్ సెక్రటరీ రాజయ్య, కోశాధికారి గిరిమిట్ల రాజేశ్వర్ రావు, భాస్కర్, రవి కుమార్, అలీ, వేద ప్రకాశ్, అయోధ్య రామయ్య, అమర్, సాంబయ్య, రైల్వే కార్మికులు, మాజీ కౌన్సిలర్ సుంచు చంద్రయ్య, గుర్రపు కోటేశ్వర్, అశోక్, గురుమూర్తి, రమేశ్, కిషన్ పాల్గొన్నారు. గ్రేటర్ 31వ డివిజన్ న్యూశాయంపేటలో కార్పొరేటర్ మామిండ్ల రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వేల్పుల మోహన్‌రావు, నాగబోయిన బాబురావు, కొడెం సంపత్, పెరుగు సురేష్, వేల్పుల పున్నమ్, ఆరేళ్లి అభిలాష్, కిరణ్, కన్నయ్య, కనుకుంట్ల కృష్ణ, శ్రీను, ఎనబోతుల సతీశ్ పాల్గొన్నారు. ధర్మసాగర్‌మండలం మల్లక్‌పల్లె గ్రామంలో సర్పంచ్ మునిగెల రాజు ముదిరాజ్, మండల కేంద్రంలో సర్పంచ్ ఎర్రబెల్లి శరత్‌చంద్ర ప్రసాద్, దేవునూర్‌లో సర్పంచ్ చిర్ర కవిత కుమార్, పెద్దపెండ్యాలలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో గాంధీ జయంతి నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు అనుపమ, మహేశ్, ఉప సర్పంచ్ దాసరి సుధాకర్, అరుణ పాల్గొన్నారు. వేలేరు మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, సర్పంచ్ కాయిత మాధవరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉప సర్పంచ్ సద్దాంహుస్సేన్, వార్డు సభ్యులు జోగు ప్రసాద్, అనిల్, జీపీ సెక్రటరీ రవికుమార్ పాల్గొన్నారు.

న్యూశాయంపేట : విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ మామిండ్ల రాజు తదితరులు

ధర్మసాగర్ : మల్లక్‌పల్లె గ్రామంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న సర్పంచ్ రాజు

కమలాపూర్ : గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న వైశ్యులు

గోపాలపురంలో స్వచ్ఛ భారత్

నయీంనగర్, అక్టోబర్ 2 : గాంధీ జయంతి సందర్భంగా గ్రేటర్ 56వ డివిజన్ గోపాలపురంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై వీధులు శుభ్రం చేశారు. రాజేందర్, సత్యనారాయణ, సాంబయ్య, మలహాల్‌రావు, నరసింహారావు, యుగంధర్ పాల్గొన్నారు.

పద్మాక్షి గుండం వద్ద..

వరంగల్ : గాంధీ జయంతి పురస్కరించుకొని స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పద్మాక్షి గుడి కట్టపై వాకర్స్ అసోసియేషన్ సభ్యులు శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు అంబటి కుమారస్వామి మాట్లాడుతూ పద్మాక్షి గుండాన్ని కలుషితం చేస్తున్నారని, దీంతో దుర్వాసన వస్తోందన్నారు. కార్పొరేషన్ అధికారులు స్పందించి గుండం చుట్టూ ఐరన్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రతినిధులు గిరి, రాజయ్య, మిద్దెల బాబు, నల్లెల రాజయ్య, ఆకుల కుమారస్వామి, పాపయ్య, రాజేశ్వర్, సురేశ్, గణేశ్, రాజయ్య పాల్గొన్నారు.

నయీంనగర్ : గోపాలపురంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ సునీల్ కుమార్

వరంగల్ : పద్మాక్షి గుండం వద్ద శ్రమ దానం చేస్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

జాగృతి జిల్లా కో కన్వీనర్‌గా హరితారెడ్డి

నయీంనగర్, అక్టోబర్ 2 : భారత జాగృతి జిల్లా కో కన్వీనర్‌గా మాడుగుల హరితారెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్, యువత రాష్ట్ర కన్వీనర్ కోరబోయిన విజయ్ కుమార్, జిల్లా కన్వీనర్ మూల రాములకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



నియామక పత్రాన్ని అందజేస్తున్న దాస్యం విజయ్‌భాస్కర్

58వ డివిజన్ బీఆర్ఎస్వీ నూతన కమిటీ

నయీంనగర్, అక్టోబర్ 2 : చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ఆదేశాల మేరకు గ్రేటర్ 58వ డివిజన్‌లో బీఆర్ఎస్వీ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. ఈ మేరకు డివిజన్ అధ్యక్షుడిగా ఎన్నికైన మహ్మద్ ఉమైర్‌కు వడ్డేపల్లిలో జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్ నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఇమ్మడి లోహితా రాజు, చిన్న, రాకేశ్, ప్రశాంత్, వీరేందర్, పరుశరాములు పాల్గొన్నారు.

అఖిల భారతీయ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా మల్లికార్జున్

కాజీపేట, అక్టోబర్ 2 : అఖిల భారతీయ బ్రాహ్మణ సేవా సంఘం(చాణక్య దళ్) రాష్ట్ర అధ్యక్షుడిగా కాజీపేట విష్ణుపురికి చెందిన అయినవోలు మల్లికార్జున్ శాస్త్రిని రెండోసారి నియమించినట్లు ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు మురళీధర్ దేశ్‌పాండే ఒక ప్రకటనలో తెలిపారు. మల్లికార్జున్ శాస్త్రి బ్రాహ్మణ సమాజం అభివృద్ధి కోసం నిరంతర పాటుపడుతున్నందున ఈ పదవిని ఇచ్చినట్లు పేర్కొన్నారు. కాగా, తన నియామకానికి సహకరించిన బ్రాహ్మణ మేధావులు, సోదరులకు మల్లికార్జున్ శాస్త్రి కృతజ్ఞతలు తెలిపారు.

నారాయణగిరిలో మహిళా భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీటీసీ రమాదేవి

అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి

ధర్మసాగర్, అక్టోబర్ 2 : గ్రామ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని ఎంపీటీసీ వల్లపురెడ్డి రమాదేవి కోరారు. మండలంలోని నారాయణగిరి గ్రామంలో మహిళా భవనం నిర్మాణం కోసం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి రూ.10లక్షలు మంజూరు చేయగా పనులకు ఎంపీటీసీ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు. పనులను న్యాణతతో చేపట్టి త్వరలోనే పనులు పూర్తి చేస్తామన్నారు. వచ్చే అంసెబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపు కోసం గ్రామంలోని కార్యకర్తలు అందరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రేమిడి ఉషకు రూ.20వేలు, ఏశబోయిన సంధ్యకు రూ.27వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో వల్లపురెడ్డి రాంరెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ వక్కల కరుణాకర్, పీఏసీఎస్ చైర్మన్ రాజయ్య, మహిళా సంఘం సీఏలు వనమాల, జమున, సదానందం, హరీశ్ పాల్గొన్నారు.

మండల విశ్వబ్రాహ్మణ కమిటీ ఎన్నిక

ఎగ్గోజు బ్రహ్మచారి, అధ్యక్షుడు

కమలాపూర్, అక్టోబర్ 2 : మండల విశ్వబ్రాహ్మణ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎగ్గోజు బ్రహ్మచారి, గౌరవ అధ్యక్షుడిగా బెజ్జంకి శంకరమూర్తి, ఉపాధ్యక్షులుగా చల్లూరి శేఖర్, చిట్టోజి స్వామి, ప్రధాన కార్యదర్శిగా వడ్లూరి మల్లయ్య, కార్యదర్శిగా చంద్రగిరి చంద్రసేన, సహాయ కార్యదర్శిగా కలకోటి రాజయ్య, ప్రచార కార్యదర్శిగా కనుకుంట్ల రాజు, కోశాధికారిగా చెంగెల్లి రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.